manachourasta

# మన చౌరాస్తా

The Complete News way

సంపుటి : 01 | సంచిక : 186 | ఆదివారం | 22.12.2024



ఓ జానకి కథ..

సినిమా పేజీలో



## క్రీడాకారులను ప్రోత్సహించేందుకే

# సీఎం కప్

- ఓటమి గెలుపునకు పునాది
- వరంగల్ ఎంపీ కడియం కావ్య
- ముగిసిన జిల్లా స్థాయి సీఎం కప్ - 2024
- విజేతలకు బహుమతులు అందజేసిన ఎంపీ

**జనగామ, మన చౌరాస్తా :**

పల్లెల నుంచి ప్రపంచస్థాయి క్రీడాకారులను తయారు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా సీఎం కప్ టోర్నమెంట్ ను నిర్వహిస్తోందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు. శనివారం, జిల్లా కేంద్రంలోని ధర్మకంచలో గల మినీ స్టేడియంలో నిర్వహించిన జిల్లాస్థాయి సీఎం కప్ 2024 ముగింపు, బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమునలతో కలిసి ఎంపీ కావ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రాన్ని క్రీడల హబ్ గా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని తెలిపారు. ఓటమి గెలుపునకు పునాది అని, విద్యార్థులు, యువత సోషల్ మీడియా, ఇతర వ్యాసనాలకు బానిసలు కాకుండా క్రీడలను అలవాటు చేసుకోవాలని సూచించారు. ప్రయత్నించి ఓడిపోవచ్చేమో కానీ ప్రయత్నించకుండా ఓడిపోకూడదన్నారు. చదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యమేనని, అప్పుడే మానసికంగా ఉల్లాసంగా, శారీరకంగా దృఢంగా తయారవుతారని తెలిపారు. ప్రథమంగా బాలికలు క్రీడల్లో రాణించాలంటే నాణ్యమైన పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ప్రస్తుత కాలంలో



ఎంతో మంది మానసిక రుగ్మతలతో బాధపడుతున్నారని, అందుకోసం ప్రతి ఒక్కరూ మానసిక ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తోందని, అందులో భాగంగానే యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ప్రారంభించిందని తెలిపారు. రానున్న రోజుల్లో ఏసియా గేమ్స్, ఒలింపిక్స్ లలో అత్యధిక పథకాలు సాధించేందుకు గ్రామస్థాయిలో ఉత్తమ క్రీడాకారులను గుర్తించి, వారికి అన్ని రకాల వసతులు కల్పించి, శిక్షణ అందించనున్నట్లు వివరించారు. చదువుతో పాటు క్రీడలు కూడా జీవితంలో భాగస్వామ్యం కావాలని, ఇందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సాహించాలని తెలిపారు.

అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సీఎం కప్ 2024 క్రీడలను అక్టోబర్ నుంచే ప్రారంభించడం జరిగిందని, సీఎం కప్ జ్యోతి ర్యాలీని ప్రదర్శించడం జరిగిందని, ఈ నెల 16 నుంచి 20 వరకు యోగా, పారాలింపిక్ క్రీడలు, తదితర 28 రకాల అన్ని క్రీడలను నిర్వహించామన్నారు. క్రీడల్లో విజేతగా నిలవడం కంటే ముఖ్యంగా పాల్గొనడం ప్రధానమని, దీని ద్వారా ఎంతో నేర్చుకోవచ్చన్నారు. చదువుతో పాటు క్రీడలను కొనసాగించాలని, దీంతో అన్ని ఉద్యోగ పోటీ పరీక్షల్లో కూడా ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు మొదటి ప్రాధాన్యతనిస్తూ ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలోని తిమ్మంపేటలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయాన్ని నిర్మించ తలపెట్టిన తరుణంలో అందులో భాగంగా స్పోర్ట్స్ ఆడిటోరియం, ఇండోర్, ప్లే గ్రౌండ్ ఉంటుందన్నారు. ఈ సీఎం కప్ క్రీడలను విజయవంతం చేసిన జిల్లా యంత్రాంగానికి, పోటీల్లో గెలిచిన జిల్లాస్థాయి క్రీడల విజేతలకు, రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులతో కలిసి ఎంపీ సీఎం కప్ 2024 జిల్లాస్థాయి క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులందరికీ ప్రశంసాపత్రాలతో పాటు గోల్డ్, సిల్వర్ మెడల్స్, సీఎం కప్ లను అందజేశారు. కార్యక్రమంలో జనగామ ఏసీపీ పార్థసారథి, డీవైఎస్ఓ వెంకట్ రెడ్డి, డీఆర్డీఏ వసంత, ప్రజాప్రతినిధులు, స్పోర్ట్స్ అథారిటీ అధికారులు, ఉపాధ్యాయులు, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డి స్పందించాలి

4

- చెవిలో పువ్వుతో సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన



## అమిత్ షా పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలి

3

- ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన



## అన్ని పండుగలకు సమాన ప్రాధాన్యం

2

- మినీ క్రిస్మస్‌లో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

General News



# క్రిస్మస్ వేడుకల్లో పాలకుర్తి ఎమ్మెల్యే

**పాలకుర్తి , మన చౌరాస్తా :** నియోజకవర్గ కేంద్రంలోని శనివారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి క్రైస్తవులకు పంచి పెట్టారు. వేడుకల నిర్వహణకు ప్రభుత్వం నిధులు కేటాయించిందన్నారు. అన్ని పండుగలకు ప్రాధాన్యత ఇస్తుందని, సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ అన్ని రంగాల్లో ముందుకు వెళుతుందని తెలిపారు. తొర్రూరు, పాలకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్లు తిరుపతి రెడ్డి, ఎల్.మంజుల, తహసీల్దార్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# వైజ్ఞానికతను చిన్ననాటి నుంచే అలవాటు చేయాలి


**బోథ్, మన చౌరాస్తా :** పాఠశాలలో నిర్వహించే వివిధ కార్యక్రమాల్లో విద్యార్థుల సామర్థ్యాలు గుర్తింపబడతాయని నాగభూషణం మెమోరియల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషోర్ కుమార్ అన్నారు. గణిత దినోత్సవ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులకు బహుమతుల ప్రధాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వివిధ పేర్లతో పాఠశాలలో నిర్వహించే కార్యక్రమాలు ప్రతిభను గుర్తించేందుకు వేదికగా మారుతాయని అన్నారు. చిన్ననాటి నుండి విద్యార్థుల్లో ప్రతిభ వెలికి తీసేందుకు వైజ్ఞానికత అలవాటు చేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. మ్యాత్స్ డే సందర్భంగా విద్యార్థులు వివిధ రూపాల్లో తయారుచేసిన గణిత పటాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రతిభ కల్పించిన విద్యార్థులకు పాఠశాల తరపున బహుమతుల ప్రధాన అందించారు.



అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఏర్పాటు చేసిన నృత్య కార్యక్రమం అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రముఖ వ్యాపారి నాగభూషణం మృతి

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి రేణిగుంట నాగభూషణం (95) శుక్రవారం రాత్రి మృతి చెందారు. 1975 వరకు అడ్తి వ్యాపారంలో రాణించిన నాగభూషణం అనంతర కాలంలో కిరాణా వ్యాపారం ప్రారంభించి ఆ రంగంలోనూ రాణించారు.



ఆయన మరణం పట్ల వార్డు కౌన్సిలర్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ప్రేమలతారెడ్డి స్థానిక ప్రముఖులు విచారం వ్యక్తం చేసి సంతాపం ప్రకటించారు. దివంగత వ్యాపారికి భార్య ముగ్గురు కుమారులు కృష్ణ, శ్రీనివాస్, మధుసూదన్ ఇరువురు కుమార్తెలు కళావతి, విజయలక్ష్మి ఉన్నారు. చిన్న కుమారుడు అమెరికా నుంచియ రానున్న నేపథ్యంలో నాగభూషణం అంత్యక్రియలు ఆదివారం ఉదయం జరుగుతాయని ఆయన పెద్ద కుమారుడు కృష్ణ తెలిపారు. పితృ వియోగానికి గురైన లయన్ కృష్ణ కుటుంబ సభ్యులకు పలువురు లయన్ ప్రముఖులు ఓదార్చారు. పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కన్న పరశురాములు, నాగబండి రవీందర్, అల్లాడి ప్రభాకర్, మహేశ్వర్, పజ్జూరి లక్ష్మి నర్సయ్య, టి. వెంకటమల్లారెడ్డి తదితరులు శ్రద్ధాంజలి ఘటించిన వారిలో ఉన్నారు.

# టీపీఏ జిల్లా అధ్యక్షుడిగా రేణుకుంట్ల మురళి

**హైదరాబాద్, మన చౌరాస్తా :** హైదరాబాద్ లో జరిగిన తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ (టీపీఏ) రాష్ట్ర సమావేశంలో జనగామ పట్టణానికి చెందిన ప్రముఖ కౌన్సిలింగ్ సైకాలజిస్ట్ అండ్ స్కిల్ డెవలప్మెంట్ ట్రేనర్ రేణుకుంట్ల మురళిని జనగామ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్నట్టు తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మోత్కురి రాంచందర్ తెలిపారు.



ఈ కార్యక్రమంలో రేణుకుంట్ల మురళి మాట్లాడుతూ వ్యక్తి సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే మానసిక ఆరోగ్యం చాలా ముఖ్యమని, నేడు సమాజంలో అనేక వ్యక్తులు ప్రతి రోజు అనేక సమస్యలను ఎదుర్కొంటూ పరిష్కార మార్గాలు దొరకక సతమతమవుతూ మానసిక ఒత్తిళ్లలకు, వ్యాధులకు గురవుతున్నారని అన్నారు. వారిలో మనోస్థైర్యాన్ని నింపే బాధ్యత సైకాలజిస్టులదేనని అన్నారు. నిద్ర లేమితో బాధపడుతున్నట్లు అయితే, ఎప్పుడూ దిగులుగా ఉంటే, ఏకాగ్రత సమస్యలు బాధిస్తున్నట్లయితే మానసిక నిపుణుల సలహా ఎంతో అనవసరమని, ఈ మధ్యకాలంలో యువతనే 25 నుంచి 35 ఏళ్ల వయసు వాళ్లే ఎక్కువగా మానసిక సమస్యలను ఎదుర్కొంటూన్నారని ఒక అధ్యయనం ద్వారా తెలిసిందని చెప్పారు.



# క్రిస్మస్‌ను ప్రశాంతంగా జరుపుకోవాలి

**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా :** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని శివునిపల్లిలో అధికారికంగా నిర్వహించిన మినీ క్రిస్మస్ వేడుకలలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ మీ అందరి ఆశీర్వాదం, ఆ ప్రభు దీవెనలతోనే ఎంపీగా మీ ముందు ఉన్నానని అన్నారు. మీ అందరి ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని కోరారు. దేశంలో క్రిస్టియన్లపై బీజేపీ ప్రభుత్వం దాడులకు పాల్పడుతుందని ఆరోపించారు. మణిపూర్ మైనారిటీలపై జరుగుతున్న దాడులు పై కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరేత్తినట్లు వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్న పిల్లలు, మహిళలు అని చూడకుండా దాడులకు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. శాంతియుతంగా ఉండే క్రిస్టియన్ల దాడులు చేస్తున్నారని, దేశంలో ఎక్కడా ఇలాంటి సంఘటనలు జరగకూడదని అన్నారు. దేశంలో ఒక్కరికి స్వేచ్ఛాయుత వాతావరణంలో జీవించే హక్కు రాజ్యాంగం కల్పించిందని స్పష్టం చేశారు. పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోమ్ మంత్రి రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ గారిని అవమానించడం సిగ్గు చేటని వెల్లడించారు. మన జీవితాలను నాశనం చేసే అధికారం ఎవరికీ లేదని అన్నారు. దేశంలో అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న క్రిస్మస్ వేడుకలలో పాల్గొనడం సంతోషంగా ఉందని, క్రిస్టియన్ సోదర సోదరిమనులకు మరోసారి ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో వెంకన్న, ఘనపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, క్రిస్టియన్ మత పెద్దలు, పాస్టర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# నిత్యవసర సరుకుల పంపిణీ

**పాలకుర్తి, మన చౌరాస్తా :** నియోజకవర్గ కేంద్రంలో క్రిస్మస్ ముందస్తు సంబరాలు కొనసాగుతున్నాయి. శనివారం కార్మెల్ కాన్వెంట్ విద్యాలయంలో వంద మంది నిరుపేదలకు నిత్యావసర సరుకులు, దుప్పట్లను యాజమాన్యం పంపిణీ చేసింది. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా నిరు పేద కుటుంబాలకు బియ్యం, నూనె, పప్పు, చెక్కర,చింతపండు సబ్బులు, నాన్యమైన దుప్పట్లు పంపిణీ చేసినట్టు విద్యాలయ ప్రిన్సిపాల్ లిస్బేత్ తెలిపారు. ఎమ్మార్వో శ్రీనివాస్, ఎంపీడీవో రాములు, ఎంఈఓ నరసయ్య, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# 7 వ రోజుకు చేరిన రైతు దీక్ష

**కురవి, మన చౌరాస్తా :** మహబూబాబాద్ జిల్లా కురవిలో రైతు దీక్ష శనివారం 7వ రోజుకు చేరుకుంది. అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలోని తట్టుపల్లి గ్రామానికి చెందిన దళితరైతు బేతమళ్ళ సహదేవ్ కురవి ఆలయం సెంటర్ లో చేపట్టిన రిలే నిరాహారదీక్ష 7వ రోజుకు చేరుకుంది. పలు రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు, రైతులు దీక్షాశిబిరాన్ని సందర్శించి తమ సంఘీభావం తెలిపారు.



# అమిత్ షా పార్లమెంటు సభ్యత్వం రద్దు చేయాలి

- **కేవీపీఎస్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దహనం**

**జనగామ, మన చౌరాస్తా :** అంబేద్కర్ పై అవమానకరమైన వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయాలని, కేంద్ర హోం మంత్రి పదవి నుంచి తొలగించాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల శేఖర్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్య, సాంబరాజు యాదగిరి డిమాండ్ చేశారు. అమిత్ షా వాక్యాలను ఖండిస్తూ శనివారం జనగామ జిల్లా కేంద్రంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇది అంబేద్కర్ పై మాత్రమే కాదని సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని కొనసాగిస్తున్న కోట్లాది మంది అనగారిన వర్గాల వారికి జరిగిన అవమానమని అన్నారు. భారత రాజ్యాంగంపై బీజేపీ చేస్తున్న దాడికి వ్యతిరేకంగా ప్రజల నుంచి పెరుగుతున్న ప్రతిఘటన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారన్నారు. భారత ప్రజలపై మనువాద భావచనాన్ని వృద్ధి ఎందుకు ఈ శక్తులు అవిశ్రాతంగా పనిచేస్తున్నాయన్నారు. సమానత్వం కోసం అంబేద్కర్ పోరాడి నడిపిన ఉద్యమాలు ఆదర్శాల పట్ల వారి లోతైన ద్వేషాన్ని వెల్లడిస్తుందన్నారు. భారత రాజ్యాంగాన్ని సవరిస్తూ మన ధర్మాన్ని అమలు చేయడం కోసం బిజెపి ప్రయత్నిస్తుందని మండిపడ్డారు. రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులను బిజెపి కాలరాస్తుందని అంబానీ అధానీలకు ఊడిగం చేస్తూ కార్పొరేట్ సేవలో మునిగిపోయిందని ఆరోపించారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పైన ప్రమాణం చేసి పదవి అనుభవించడం అలాంటి గొప్ప మహానుభావుని అవమానించడం అవహేళన చేయడం బిజెపి రాజనీతికి నిదర్శనం అన్నారు. ప్రజా సమస్యల ఏజెండాను పక్కదారి పట్టించే విధంగా పార్లమెంటు సమావేశాల సమయాన్ని వృథా చేయడం సరైనది కాదని ఆయన హితువు పలికారు. కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి ఏదునూరి మధర్, కలుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి అజ్మీర సురేష్ నాయక్, అంబేద్కర్ ఇష్టు కన్నారపు పరశురాములు , కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు తూటి దేవదానం, జిల్లా ఉపాధ్యక్షురాలు పల్లెర్ల లలిత, కెవిపిఎస్ మహిళా కో కన్వీనర్ ఎండి హతియా సుల్తానా, కెవిపిఎస్ పట్టణ కార్యదర్శి బొట్ల శ్రావణ్ కుమార్, ఎస్ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి ధర్మాభిక్షం, ఆటో యూనియన్ రంగం నాయకులు బూడిద ప్రశాంత్, ఐద్వా పట్టణ కార్యదర్శి పందిళ్ళ కళ్యాణి, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు సుమ, భాషాపాక విష్ణు కెవిపిఎస్ నాయకులు గడ్డం యాదగిరి, మారపాక రమేష్, ఆరూరి కృష్ణ, బూడిద అంజమ్మ, ఎర్ర అనిత, బండ రమ, చింతల శ్రీలత, కొమ్మగల్ల మని, లక్మి తదితరులు పాల్గొన్నారు.

# బాలరాజును సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**బచ్చన్నపేట, మన చౌరస్తా :** బచ్చన్నపేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రం బాలరాజు పద్మశాలి సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ గా ఎన్నిక అయిన సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ బచ్చన్నపేట మండల అధ్యక్షులు ఎద్దు హరీష్, జిల్లా సందీప్, కొండ హరికృష్ణ, ప్రకాష్, అఖిల్ మాల, తిరుపతి రెడ్డి, దాచేపల్లి అభి తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థులకు క్విజ్ పోటీలు

**చేర్యాల, మన చౌరాస్తా :** గణిత దినోత్సవ సందర్భంగా విద్యార్థుల్లో మండల స్థాయి క్విజ్ పోటీలు ఎంఈఓ రచ్చ కిష్టయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జె .బిక్షం అధ్యక్షత వహించగా క్విజ్ పోటీలకు ముఖ్యఅతిథిగా సిద్దిపేట డీఈవో శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల్లో పోటీ తత్వం, సృజనాత్మకత, క్రమశిక్షణను, నైతిక విలువను పెంపొందించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడానికి ఎంఈఓ రచ్చ కిష్టయ్య ఈ పోటీలో నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ క్విజ్ పోటీల్లో ప్రథమ బహుమతి గెలుచుకున్న జిల్లా పరిషత్ సెకండరీ స్కూల్ గుర్జకుంట, ద్వితీయ బహుమతి సాధించినజిల్లా పరిషత్ సెకండియర్ హై స్కూల్ అర్జున పట్ల,తృతీయ బహుమతి సాధించిన జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల లు ముస్త్యాల, తాడూరు, ప్రోత్సాక బహుమతిగా ఆకునూరు పాఠశాల ఉపాధ్యాయులను, విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

**చేర్యాల, మన చౌరాస్తా :** సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం లాంటిది అని ప్రతి పేద వానికి అందే విధంగా చూడాలని జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. గత పాలకులు సీఎం రిలీఫ్ ఫండ్ విషయం లోచెక్కు ల పంపిణీ మంజూరు విషయంలో రాజకీయాలు చేశారని, చెక్కులు మంజూరైన నేటికి లబ్ధిదారులకు అందలేదని అన్నారు. హరీష్ రావు ఆఫీసులో వచ్చిన చెక్కులను ఇతరుల పేరుపై బ్యాంకులో వేసి లక్షల్లో మోసానికి పాల్పడ్డారని అన్నారు. పేదలు మాత్రమే సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తు చేసుకుంటారు వారిని మోసం చేయడం అంటే మనల్ని మనం మోసం చేసుకోవడమే అన్నారు. నేడు చేర్యాల, మద్దూరు, కొమరవెల్లి దూల్మిట్ట బచ్చన్నపేట ఐదు మండలాలలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసినట్టు చెప్పారు. కార్యక్రమంలో జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పుర్మ ఆగం రెడ్డి, చేర్యాల మండల అధ్యక్షుడు కొమ్మురవి బచ్చన్నపేట మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి, కొమరవెల్లి మండల అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్, చేర్యాల మార్కెట్ వైస్ చైర్మన్ కామెడీ జీవన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులుబందీగా రాకేష్, అందే నానిబాబు, సంతోష్‌రెడ్డి, బాలరాజు, చేర్యాల పట్టణ అధ్యక్షుడు మంచాల చిరంజీవి, దాసరి శ్రీకాంత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు భాను కనకయ్య,కుమార్, మహేష్, మహేందర్ రెడ్డి, రాకేష్, జెంగిటి విద్యనాథ్, మహిళా కాంగ్రెస్ నాయకులు సందిటి లక్ష్మీరెడ్డి,చల్ల లత తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**బచ్చనపేట, మన చౌరాస్తా :** మాజీ ఎమ్మెల్యే, జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో చేర్యాల లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పలు మండలాలకు చెందిన బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేశారు. బచ్చన్నపేట మండలం లోని లింగంపల్లి గ్రామానికి చెందిన గర్నెపల్లి ఐలయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందగా వారికి సీఎం రిలీఫ్ ఫన్డ్ చెక్కును అందజేశారు. కార్యక్రమంలో బచ్చనపేట మండల అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, యూత్ కాంగ్రెస్ మండలం అధ్యక్షులు ఎద్దు హరీష్‌తో పాటు పలు మండలాల అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చెద్దర్లు పంపిణీ

**జనగామ, మన చౌరాస్తా :** చలి తీవ్రత దృశ్య జనగామ పట్టణంలో నీలువ నీడలే నిరాశ్రయులకు అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం చెద్దర్లు పంపిణీ చేశారు. నెల్లుట్ల నరసింహారావు కుమారుడు ప్రీతం మానవత దృక్పథంతో ఇందుకు సాయం అందించారని అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజు, మైపాల్ ముదిరాజు, బొట్ల సాయి, బింగి నరసింహులు, మద్దెల కార్తీక్, లకన్ సింగ్, మహమ్మద్ అఫ్రోజ్, మహమ్మద్ యాకూబ్ పాల్గొన్నారు.

General News



## సీఎం కప్ కైవసం చేసుకున్న

# మైనార్టీ కాలేజీ విద్యార్థులు

- **17 మంది రాష్ట్ర స్థాయికి ఎంపిక**

**జనగామ, మన చౌరాస్తా :** జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో ఇటీవల నిర్వహించిన సీఎం కప్ క్రీడల్లో తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల (బాలుర 1) జనగామ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చాటి సీఎం కప్ కైవసం చేసుకున్నారని కళాశాల ప్రిన్సిపాల్ పి.అనిల్ బాబు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జనగామ మినీ స్టేడియంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను వరంగల్ ఎంపీ కడియం కావ్య, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, జనగామ ఏసీపీ పార్థసారథి చేతుల మీదుగా విద్యార్థులు పతకాలతో పాటు కోకో విభాగంలో సీఎం కప్పు కైవసం చేసుకున్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రశంసిస్తూ జనగామ జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి రవీందర్, కళాశాల కోఆర్డినేటర్ ఐ.వీరస్వామి , అధ్యాపకులు, పీడీ జె.రాజు, వార్డెన్ సల్మాన్ తదితరులు అభినందించారు.

WANTED విలేకరులు కావలెను



www.manachourasta.com
మన చౌరాస్తా
The Complete News way



'మన చౌరాస్తా' తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రిబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తి స్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'మన చౌరాస్తా' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9676400812



## సీపీఎం రాష్ట్ర నాలుగో మహాసభలను

# జయప్రదం చేయండి

**చేర్యాల, మన చౌరాస్తా :** నిరంతరం ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటాల నిర్వహిస్తున్న సీపీఎం పార్టీ రాష్ట్ర నాలుగో మహాసభలను 2025 జనవరి 25 నుంచి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరగనున్నాయని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి తెలిపారు. శనివారం రోజున చేర్యాల పార్టీ కార్యాలయంలో పార్టీ మండల కమిటీ కార్యదర్శుల సమావేశం గొర్రె శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. శెట్టిపల్లి సత్తిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఈ మహాసభలో రాష్ట్రంలోని ఆర్థిక, అంశాలు, కార్మికులు, కర్షకులు, మహిళలు, ఉద్యోగులు, విద్యార్థులు ప్రజల సమస్యల గురించి చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా అనుసరిస్తున్న విధానాలతో ఆర్థిక విధానాలు వ్యవసాయ రంగం పారిశ్రామిక రంగం దివాలా తీశాయని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో అనేక హామీలు ఇచ్చి హామీల నెరవేర్చడంలో వైఫల్యం చెందిందని అనేక సమస్యలు ప్రజలు ఎదుర్కొంటున్నారని ప్రజల తరపున సిపిఎం పార్టీపోరాడుతుంది అన్నారు. జనవరి 25 న జరిగే భారీ బహిరంగ సభకు మండలంలోని కార్మికులు, కర్షకులు, మహిళలు, ఉద్యోగులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్ర నాలుగో మహాసభల కరపత్రాలను ఆవిష్కరణ చేశారు,ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట్ మావో, మండల కార్యదర్శి బండకింది అరుణ్ కుమార్, మండల కమిటీ సభ్యులు నాగపురి కనకయ్య, గొర్రె శ్రీనివాస్, స్వర్గం శ్రీకాంత్, దర్శనం రమేష్, రేపాక కుమార్, మల్కని ఎల్లయ్య, దొండ కాయలు సంపత్, సూర్ణ తిరుపతి, ఎండి కరీం, శాఖ కార్యదర్శులు దండ్ల రమేష్, బొడిగం చంద్రరెడ్డి, గోగురు చంద్రకళ, గుండ్ర రవీందర్, మర్యాల సత్తయ్య, ఎండి ఏజాస్, పొన్నమైన సిద్దులు, తాడూరి నర్సింలు, శెనిగరం కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



# సీఎం స్పందించాలి

- **చెవిలో పూలు పెట్టుకొని నిరసన**

**జనగామ , మన చౌరాస్తా :** గత సంవత్సరం పీసీసీ హోదాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులు చేస్తున్న నిర్వాదిక సమ్మె 12వ రోజుకు చేరుకుంది. శనివారం ఆర్ఎంపి ,పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా బాధ్యులు, విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా బాధ్యులు సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరవధిక సమ్మెకు సంఘీభాగం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్టు వ్యవస్థ నిర్మూలిస్తానన్న మాటలు నీటి మూటలుగానే మిగిలాయని మండిపడ్డారు. పెట్టి చాకిరి చేస్తున్న ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించాలని కోరారు. ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎం రామకృష్ణ, జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి రమేష్, రిటైర్ ఉద్యోగుల సంఘం బాధ్యులు పాల్గొన్నారు.

# మన చౌరాస్తా

22.12.2024 ఆదివారం



## పార్ట్ 3పై క్లారిటీ..

సినిమా, మన చౌరాస్తా : విజయ్ సేతుపతి, దర్శకుడు వెట్రిమారన్ కలయికలో రూపొందిన విడుదల పార్ట్ 2 ఇవాళ థియేటర్లలో అడుగు పెట్టింది. మొదటి భాగం ఇష్టపడిన వాళ్ళు సీక్వెల్ మీద రెట్టింపు ఆసక్తితో ఎదురు చూశారు. మామూలుగా తమిళంలో సెకండ్ పార్టులు వర్కౌట్ అయిన దాఖలాలు తక్కువ. అందుకే ఇది సెంటిమెంట్ బ్రేక్ చేస్తుందా లేదానే అనుమానాలు తలెత్తాయి. ఎడిటింగ్ కు ముందు మొత్తం నాలుగున్నర గంటలకు పైగా ఫైనల్ కట్ వచ్చిందనే ప్రచారం చెన్నై వర్గాల్లో తిరిగింది. అంటే విడుదల పార్ట్ 3 ఉంటుందనే ప్రచారం ఊపందుకుంది. అయితే సినిమా చూశాక పూర్తి క్లారిటీ వచ్చేసింది. వెట్రిమారన్ విడుదల కథని ముగించేశారు. విజయ్ సేతుపతి పోషించిన పెరుమాళ్ పాత్ర గత జీవితంతో పాటు అతను నక్సలైట్ గా మారేందుకు ప్రేరేపించిన పరిస్థితులు చూపించిన వెట్రిమారన్ క్లైమాక్స్ ని అధిక శాతం ప్రేక్షకులు ఊహించినట్టే ముగింపు ఇచ్చేసి కొనసాగింపు లేదనే సంకేతం ఇచ్చేసాడు. విడుదల పార్ట్ 1లో సినిమా మొత్తం కనిపించే సూరి ఇందులో చాలా పరిమిత స్క్రీన్ స్పేస్ దక్కించుకున్నాడు. ఉండాలంటే ఉండాలనే తరహాలో మూడు నాలుగు సీన్లు, అయిదారు డైలాగులు పెట్టారు. ఒక ముఖ్యమైన సన్నివేశం పడిరది కానీ ఓవరాల్ గా చూపించిన ప్రభావం తక్కువే. తమిళనాడులో విజయావకాశాలు ఎక్కువగా ఉన్న విడుదల పార్ట్ 2 తెలుగులో ఏ మేరకు మెప్పిస్తుందో చెప్పడం కష్టమే. సీరియస్ టోన్ లో సాగుతూ పార్ట్ 1 ఉన్నంత గ్రిప్పింగ్ గా అనిపించకపోవడం కొంత ప్రభావం చూపించవచ్చు. పైగా ఇళయరాజా సంగీతం సైతం ఏమంత కిక్ ఇవ్వలేదు. పావురమా పాట మినహాయించి బ్యాక్ గ్రౌండ్ స్కోర్ లో ఆయన ముద్ర అంతగా వినిపించలేదు. టెక్నికల్ గా మాత్రం మెచ్చుకునేలా సాగింది. మంజు వారియర్ పర్వాలేదనిపించింది. అన్ని వర్గాల ఆదరణ దక్కడం అనుమానంగానే ఉంది. లేదూ స్లో పాయిజన్ లా రోజులు గడిచేకొద్దీ జనాలకు కనెక్ట్ అవుతుందో లేదో చూడాలి.



## ఓ జానకి కథ..

సినిమా, మన చౌరాస్తా : సురేష్ గోపి, అనుపమ పరమేశ్వరన్ ముఖ్య పాత్రల్లో నటించిన చిత్రం 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ (జె.ఎస్.కె)'. బైజు సందోష్, మాధవ్ సురేష్ గోపి, దివ్య పిళ్లయి, అస్కర్ అలీ ఇతర ముఖ్య పాత్రలు పోషించారు. కాస్మోస్ ఎంటర్టైన్మెంట్స్ పై ప్రవీణ్ నారాయణ దర్శకత్వంలో జె. ఫణీంద్ర కుమార్ నిర్మిస్తున్నారు. యదార్థ సంఘటన ఆధారంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో జానకిగా అనుపరమేశ్వరన్ తనకు జరిగిన అన్యాయాన్ని కోర్టులో ఎలా ఎదుర్కొంది అన్న అంశాన్ని ఇంటెన్స్ డ్రామాగా తెరకెక్కించారు. ఈ కేసును వాదించే లాయర్ పాత్రలో సురేష్ గోపి నటించారు. ఈ ఇంటెన్స్ కోర్ట్ రూమ్ డ్రామా చిత్రాన్ని ఫిబ్రవరిలో విడుదల చేస్తామని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి సహ నిర్మాతలు: సేతురామన్, హుమాయున్ అలీ అహమ్మద్ డిఓపి: రెనదివ్, ఎడిటర్: సంజిత్ మహమ్మద్, సంగీతం : గిరీష్ నారాయణన్, జిబ్రాన్.

# Varsha




మీ పుట్టిన రోజు, పెళ్లిరోజుల శుభాకాంక్షలు.. నూతన సంవత్సర గ్రీటింగ్ కార్డ్స్ మరియు క్యాలెండర్లను ఆకర్శనీయంగా డిజైనింగ్ చేయబడును.. వివరాలకు ఈ కింది నంబర్లను సంప్రదించండి.

**8555 800 812**

**9676 400 812**